# భార్యాభర్తల మధ్య ఎప్పుడూ గొడవలే... ఏంచేయాలి?

మేడమ్! గారికి నమస్కారాలతో... మా అమ్మాయి పుట్టిన తేది 31-3-1972 శుక్రవారం ఉదయం గం॥ 7.32 ని॥లకు, జన్మస్థలం చిత్తూరు. మా అమ్మాయి వివాహం 2002 ఏప్రిల్ 17వ తేదిన ఉదయం 4 గం॥లకు తిరుపతి సమీపంలోని తిరుచనూరులో జరిగింది. మొదటి నుంచి అబ్బాయి అమ్మాయిని వేధిస్తూ బాధలకు గురి చేస్తున్నాడు. భార్యాభర్తలిరువురు అన్యోన్యంగా ప్రేమగా జీవించే మార్గాన్ని సూచించమని ప్రార్థన. ఈ ఉత్తరంతో పాటు అబ్బాయి, అమ్మాయి జాతకాలు కూడా పంపిస్తున్నాను. వెంటనే జవాబిస్తారని ఆశిస్తున్నాను..

– ఎన్.హెచ్.బాబు

మీ అమ్మాయి జాతకం ప్రకారం ఏలినాటి తీవ్రంగా ఉంది. ఒక ప్రక్కన 'శని' దశ (శని, అంతర్దశ) నడుస్తున్నది. ఏలినాటి శని 2017 దాకా వుంది. అలాగే మీ అల్లుడి నక్షత్రం రోహిణి 2. వారి వివాహం ఏలినాటి శనిలో వివాహం జరిగింది. 2005 దాకా వుంది, ఒకరి తర్వాత ఒకరికి వస్తున్న గ్రహస్థితి అనుకూలంగా లేదు. దీనికి మీరు అతనికి వాస్తు ప్రకారం 'ఈశాన్యం' పనికి రాదు అని చెప్పండి. ఆమెకి పడమర పనికి రాదు. నా ఉద్దేశ్యం ప్రకారం ఆమె వెళ్ళిన ఇల్లు పడమర ముఖం అయ్యి ఉంటుంది. దాని వలన ఆమె చాలా ఇబ్బందులు, మానసిక అశాంతితో బాధపడుతున్నది. ఈ క్రింద సూచించిన పరిహారాలు వారితో పాటింపజేయండి. అంతా సర్దుకుంటుంది.

**పరిహారాలు: అమ్మాయికి**

1. పడమర ముఖం కాని ఇల్లు అవ్వాలి.
2. ప్రతి శనివారం నవగ్రహ దేవాలయ సందర్శన (19 వారాలు)
3. శని, గురు జపం, శాంతి అవసరం (శనివారం)
4. కుడి చేతి ఉంగరం వేలుకి (4వ వేలుకి) కెంపు, పుష్యరాగం కలిపి ధరించాలి.
5. నీలం, గోమేధికం ఉంటే తీసెయ్యాలి.
6. నల్లావుకి నువ్వుండలు తినిపించాలి (19 శనివారాలు)

**పరిహారాలు: అతనికి**

1. కనక పుష్యరాగం వుంటే తీసెయ్యాలి.
2. 'ఈశాన్యం' లేని ఇంట్లో ఉండాలి.
3. డైమండ్ 11 సెంట్స్ ఎడమచేతి మధ్య వేలికి ధరించాలి.
4. ప్రతి గురు, మంగళ వారాలు దత్తాత్రేయుడు / సాయి మందిరానికి వెళ్ళాలి.

ఇరువురూ పైన చెప్పినవి పాటిస్తే అన్ని విధాలా బాగుంటుంది. వారి వైవాహిక జీవితం సుఖమయమవుతుంది.

★★★

పేరు : తిరుమల
పుట్టినతేది : 15-12-1985
సమయం : 7-45 ఉదయం
జన్మస్థలం : సిరిసిల్ల, కరీంనగర్ జిల్లా
ప్రశ్న : వివాహం అలస్యం అవుతుంది. తొందరగా వివాహము జరగాలి. తరువాత వైవిహిక జీవితం బాగుండాలి. ఏం చేయమంటారు.

వివాహము త్వరగా జరగకపోవడానికి గ్రహస్థితి అంతగా బాగాలేకపోవడమే కారణం. మీరు ఇచ్చిన సమాచారం బట్టి మీకు వివాహ ఘడియలు 2012 మే నుంచి మొదలవుతాయి. మీ వైవాహిక జీవితం సక్రమంగా సాఫీగా సాగటానికి, చక్కని భాగస్వామి రావటానికి, త్వరగా వివాహం జరుగటానికి ఈ క్రింది మంత్రం జపించగలరు. (వివాహసిద్ధికై పురుషులు ఎవరైనా ఈ క్రింది మంత్రాన్ని జపిస్తే త్వరగా అవుతుంది వివాహం)

శ్లో॥ విశ్వావసో గంధర్వరాజ కన్యాం
సాలంకృతాం
మమాభీప్సితాం ప్రయచ్ఛ ప్రయచ్ఛ నమః
(రోజుకు 108 సార్లు)

ఇలా ప్రతిరోజు ఉదయం దాదాపు 60 రోజులు పఠించండి. అంతేకాకుండా ఈ క్రింది మంత్రాన్ని కూడా బాగా పఠించండి...

__మంత్రం:__

దేవేంద్రాణి నమస్తుభ్యం దేవేంద్ర
ప్రియభాషిణి
వివాహం భాగ్యమారోగ్యం పుత్ర లాభంచ
దేహిమే (1108 సార్లు)
కాత్యాయని మహామాయే
మహాయోగిన్యధీశ్వరీ
నందగోపసుతం దేవిపతిం మే
కురుతేనమః (1108 సార్లు)
మహాకాళీ మహాలక్ష్మి మహా సారస్వతీ ప్రభ
ఇష్ట కామేశ్వరీ కుర్యాత్ విశ్వశ్రీః విశ్వ
మంగళమ్ !
షోడశీ పూర్ణ చంద్రభా మల్లికార్జున గేహినీ
ఇష్ట కామేశ్వరీ కుర్యాత్ జగన్నీ రోగ
శోభనమ్!
జగద్ధాత్రీ లోకనేత్రీ సుధ నిష్యంది సుస్మితా
ఇష్ట కామేశ్వరీ కుర్యాత్ లోకం సద్బుద్ధి
సుందరమ్!
పరమేశ్వరి రాల్లభ్య
దివ్య
సౌభాగ్య సుప్రభ
ఇష్టకామేశ్వరీ
దద్యాత్
మంగళ్యానంద
జీవనమ్
(21 సార్లు)



డా. ఈదుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

*గమనిక:* ప్రియమైన 'జాతకం' పాఠకులకు ఈ శీర్షిక ద్వారా తెలిజేయునది ఏమనగా... జాతకం లోని సందేహాలు నివృత్తి చేయటానికి మేం కూపన్ నింపి పంపమన్నాము. అలా చేయకుండా చాలామంది కేవలం కార్డు మీదనే దాదాపు నాలుగు ప్రశ్నలు రాసి పంపుతున్నారు. దయ చేసి క్రింది నియమాలు పాటించగలరు.

★ కేవలం ఒక్క ప్రశ్న మాత్రమే అడుగగలరు.

★ పూర్తి సమాచారం లేని ప్రశ్నలు పంపద్దు (పుట్టిన తేది, సమయం, స్థలం చాలా అవసరం)

★ సంపూర్ణ జాతకం శీర్షిక ద్వారా తెలుపుట మాకు ఇబ్బంది. అది మీకు తెలుసు కావున సంపూర్ణ జాతకం కావాలనుకునే పాఠకులు పర్సనల్ అపాయింట్‌మెంట్ తీసుకొని కలవండి.

★ ప్రశ్నతో పాటు వీలయితే మీ జాతకచక్రం జతపరిస్తే త్వరగా సమాధానం చెప్పడానికి వీలవుతుంది.

★ మీరు పంపిన ఉత్తరానికి జవాబు వెంటనే వ్రాయడం కష్టం ఎందుకంటే ప్రతిరోజు వందల సంఖ్యలో మాకు ఉత్తరాలు అందుతాయి.

★ సమయం పట్టినా కొంచెం ఎదురు చూడగలరని ప్రార్థన.

★ ఫోన్ చేసి అడగటం వల్ల ఉపయోగం ఉండదు.

★ క్లుప్తంగా అడిగే ప్రశ్నలకు సమాధానం త్వరగా ఇవ్వగలం.

★ సరియైన సమాచారం లేని ప్రశ్నలు పరిశీలించుట కష్టం.

కాబట్టి పై విషయాలు దృష్టిలో ఉంచుకొని పాఠకులు ప్రశ్నలు రాయగలరని మనవి.

– మీ పద్మజారాణి